క్లుప్తంగా

గిరిజనుల హక్కుల పరిరక్షణకు కృషి


పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. జనవరి7న విజయవాడలో జరిగే గిరిజనుల శంఖరావం పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనులకు మంత్రి , ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారన్నారు. గిరిజనులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. జీవీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ , నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, మార్కెట్ యార్డ్ వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, సర్పంచ్ పార్వతమ్మ, జీవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు నాయక్, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రవినాయక్, భాస్కర్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మహిళల ఆర్థికాభివృద్ధి


డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందిస్తున్న దృశ్యం

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే డ్వాక్రా మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి జరిగిందని ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత అన్నారు. గురువారం డ్వాక్రా సంఘాలకు రూ.1,03,00,000 మెగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఆమెతో పాటు ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు మాట్లాడారు. జగనన్న ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మహిళా సంఘాల రుణాలను 4 విడతలుగా మాఫీ చేశారన్నారు. జగనన్న చేయూత, తోడు వంటి పథకాలతో మహిళా ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, లక్ష్మీనారాయణ, సుధాకర్, మెప్మా టీఎంసీ చంద్రశేఖర్, డైరెక్టర్ పాళ్యం శ్రీనివాసులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న డీఎస్పీ నరసింగప్ప

గుంతకల్లు: బ్యాంకు మేనేజర్లు సిబ్బంది పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ యూ.నరసింగప్ప సూచించారు. ఇటీవల అనంతపురంలో బ్యాంకు ఏటీఎంలో నగదు జమ చేసే ప్రైవేట్ సిబ్బంది అడిన డ్రామా విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం డీఎస్పీ తన కార్యాలయంలో బ్యాంకు ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు.

తాడిపత్రిటౌన్: బ్యాంకు పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డీఎస్పీ సీఎం గంగయ్య బ్యాంకర్లకు సూచించారు. పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

కట్టెతో వ్యక్తిపై దాడి

యాడికి: తల్లిని బాగా చూసుకోవాలని చెప్పిన వ్యక్తిపై మంగళవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు కట్టెతో దాడి చేశారు. వివరాలు.. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాలు.. కమలపాడు గ్రామానికి చెందిన పెద్దక్క వీఆర్ఏగా పని చేస్తోంది. అదే గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి రాత్రి పొలం నుంచి ఇంటికి పోతుండగా గ్రామ శివారులో పెద్దక్క కనబడింది. ఎందుకు ఇక్కడ ఉన్నావని ఆమెను మధుసూదన్‌రెడ్డి అడగ్గా తనకుమారుడు పెద్దన్న సరిగా చూసుకోవడం లేదని, యాడికి వెళ్తున్నానని చెప్పింది. దీంతో ఆయన బైక్‌పై ఆమెను ఇంటి దగ్గర దింపి బాగా చూసుకోవాలని ఆమె కుమారుడు పెద్దన్నకు చెప్పాడు. కోపోద్రిక్తులైన పెద్దన్న, అతని కుమారుడు సురేష్ మధుసూదన్‌రెడ్డి తలపై కట్టెతో రక్తగాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతు ఆత్మహత్య


గోవిందు (ఫైల్)

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. రైతు ముంత గోవిందు (68)కు నాలుగు ఎకరాలు భూమి ఉంది. ఇందులో పత్తి పంట సాగు చేశారు. రెండేళ్లుగా పంట దిగుబడి రాకపోవడంతో సుమారుగా రూ.7 లక్షల దాకా అప్పులయ్యాయి. అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర వేదనకు గురై పొలంలో పురుగుల మందు తాగాడు. మృతుడి కుటుంబ సభ్యులఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు యాడికి సీఐ శంకర్ రెడ్డి తెలిపారు.

జీవాలకు టీకాలు

శింగనమల: జిల్లా వ్యాప్తంగా గొర్రెల్లో పారుడు రోగానికి ఉచిత టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం పెరవలిలో గొర్రెలకు ఉచిత టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డీడీ రమేష్‌రెడ్డి, జంతు వ్యాధి నివారణ కేంద్రం ఏడీ రామచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు


గుత్తిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


తాడిపత్రిలో ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

గుంతకల్లుటౌన్: 'ప్రజా సంక్షేమ రథసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మా నమ్మకం, భావితరాల భవిష్యత్తు నువ్వేనని భావిస్తున్న ప్రజలు వన్స్‌మోర్..జగన్ సార్ అంటూ నినదిస్తున్నారు' అని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్యే వైవీఆర్, మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్, ఎంపీపీ మాధవి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్ భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. హ్యాపీ బర్త్‌డే సీఎం సార్..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో జగన్ సమర్థ పాలకుడని, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. ప్రజలకు నిరంతరం సేవలందించేందుకు గానూ జగనన్నకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు అందించాలని అందరూ కోరారు. ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కసాపురం, రామాలయ ట్రస్ట్‌బోర్డు ధర్మకర్తలు, జేసీఎస్ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలో గురువారం సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కేక్ కట్ చేసి కమ్యూనిటీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత భారీ కేక్ కట్ చేశారు. దాదాపు 700 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. దాదాపు 1000 మందికి మాంసాహార విందు ఏర్పాటు చేశారు. దేవరపల్లి సచివాలయంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రూరల్, పట్టణ కన్వీనర్లు కే నారాయణరెడ్డి, జోజోడే కుమార్, సచివాలయ పట్టణ, రూరల్ కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి, కో కన్వీనర్ శివారెడ్డి, బీసీసెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ వై సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం గుత్తి మండల ఎంటీఎస్–98 ప్రభుత్వ ఉపాధ్యాయులు జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉపాధ్యాయులు మురళి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం శింగనమలలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీనారాయణ, సర్పంచ్‌లు వెంకటరాముడు, గోపాలురెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంతోపాటు రాయలచెరువు, చందన గ్రామాల్లో గురువారం సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ హసీనాబేగం, సర్పంచు తలారీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

నార్పల: మండల కేంద్రంలోని సుల్తాన్‌పేట వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నేత, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి కేక్ కట్ చేశారు. కొత్త బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప జగనన్న చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచు మన్నీల సుప్రియ, వైస్ ఎంపీపీ వెంకటలక్ష్మి, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

నార్పలలోని శ్రీ సత్యసాయి బాల బాలికల అనాథాశ్రమానికి వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, రాష్ట్ర నాటక అకాడమీ మాజీ చైర్మన్ హరిత రెండు నెలల సరిపడా నిత్యవసరాలను అందజేశారు. కార్యక్రమంలో సిద్దరాపురం సర్పంచు సాకే రామాంజినేయులు, బండారు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను గార్లదిన్నెతో పాటు కల్లూరు,మర్తాడు, తిమ్మంపేట, తలగాచిపల్లిలో ఘనంగా నిర్వ హించారు. మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఈశ్వరయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు తాడిపత్రిలో ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 340 మంది రక్తదానం చేశారు. ముందుగా ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి వైఎస్సార్ సర్కిల్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఫొటో ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, మైనార్టీ నాయకులు గయాజ్‌బాషా(మున్నా) పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, గంగుల కుంటకేశవరెడ్డి, మనోజ్‌కాశి, బాబా, రంగనాథరెడ్డి, పల్లె నాగేశ్వర్‌రెడ్డి, కౌన్సలర్లు, వార్డు ఇన్చార్జ్‌లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: చిట్టూరు, ఏ.తిమ్మాపురం, లక్ష్మంపల్లి, పి.వీరన్నపల్లి, పెద్దవడుగూరులోసీఎం వైఎస్ జగన్ జన్మదినం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్‌చేసి చిన్నారులను మిఠాయిలను పంపిణీ చేశారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వీరా


ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేస్తున్న సీపీ భవానీ, వీసీలు నైరుతి, మైమూన్


పామిడి ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


శింగనమలలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


యాడికి మండలం రాయలచెరువులో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


నార్పలలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


కేక్ కట్ చేస్తున్న యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి


గార్లదిన్నె మోడల్ స్కూల్లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బడుగుల సంక్షేమానికి జగనన్న కృషి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలను అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆదుకొని వారికి ఆశాజ్యోతిగా నిలిచారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. సీఎం వైఎస్ జగన్ జన్మదినం పురస్కరించుకుని గురువారం ఎస్ఆర్ఐటీలో భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న నాలుగున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. గతంలో నియోజకవర్గంలో తాగు, సాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. జగనన్న శింగనమల చెరువుతో పాటు, అన్ని చెరువులను లోకలైజేషన్ చేశారన్నారు.

430 మంది రక్తదానం

ఈసందర్భంగా కళాశాలలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల నుంచి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు 430 మంది రక్తదానం చేశారు. ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యే యామినీబాల, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీత, వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, జెడ్పీటీసీలు భాస్కర్, భోగాతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీలు యోగేశ్వరి, నాగేశ్వరరావు, వెంకట్రాముడు, భూమిరెడ్డి రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, పైలా నరసింహయ్య

బడుగుల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారంకొర్రపాడు వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని దళిత సంఘాల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో శ్రమించారన్నారు. సీఎం వైఎస్ జగనన్న పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు, ఎస్సీ,ఎస్టీ, బీసీలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బాలికల గురుకుల పాఠశాలను రాప్తాడు నుంచి కొర్రపాడుకు తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థుల సంక్షేమానికి చర్యలు చేపట్టామన్నారు. నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, జెడ్పీటీసీ భాస్కర్, బీకేఎస్ సర్పంచ్ పార్వతి, ఎస్సీ, ఎస్టీసెల్ మండల కన్వీనర్లు కాటమయ్య, సాకే లక్ష్మీనారాయణ, నార్పల మిద్దె కుళ్లాయప్ప, ఎస్సీసెల్ నాయకులు గంగరాజు, కేపీ నారాయణస్వామి, జీవీఎస్ నాయకులు మల్లికార్జున, నాగభూషణ, రామాంజనేయులు, చిన్న పెద్దన్న, తరుపాలు, నారాయణస్వామి, ఓబిలేసు, సత్యమయ్య, రమణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


భూ పంపిణీ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుత్తిలో గురువారం జరిగిన పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. మొదట గాంధీ సర్కిల్ వద్ద సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం ఆర్అండ్‌బీ బంగ్లాలో వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే 215 మంది పేద మహిళా రైతులకు 254 ఎకరాల భూమికి సంబంధించిన భూమి పత్రాలు(పట్టాలు)అందజేశారు. తదనంతరం 11వ వార్డు సచివాలయంలో ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు తమ డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. సీఎం జగన్ అంగన్‌వాడీలకు న్యాయం చేస్తారని ఎమ్మెల్యే చెప్పారు. తదనంతరం ఎంఈఓ రవి నాయక్, హెచ్ఎం ఉషాతో కలిసి ఎమ్మెల్యే జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 167 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని సీఎం జగన్‌కు మరోసారి అవకాశమివ్వాలన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనించాలంటే సీఎంగా మరోసారి జగన్ రావాలన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు నోటికొచ్చిన అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. చంద్రబాబు తలకిందలు తపస్సు చేసినా ముఖ్యమంత్రి కాలేడన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు వరలక్ష్మి, పద్మలత, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్దన్ రెడ్డి, సచివాలయ పట్టణ, మండల కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, పంచాయతీ రాజ్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేడల వెంకటరాముడు, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, రాజ్‌కుమార్ రెడ్డి, మల్లి, మున్సిపల్ కౌన్సిలర్లు ఫరూక్, వాల్మీకి శివ, కేవీ రమణ, వరదరాజులు, నరేష్, అరవింద బాబు, సులోచన, నజీర్ సీనియర్ నాయకులు హరి, భీమలింగ, వెల్డింగ్ రవూఫ్, జీపు రమణ, వెంకటరాముడు, రంగయ్య, సునీల్, బింగి బాబు, మర్తాడు దాదా పాల్గొన్నారు.

'మన మహిళలతో మన ఎమ్మెల్యే' జయప్రదం చేయండి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన 'మన మహిళలతో మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కోరారు. గురువారం నీలాంపల్లిలో కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లొచ్చన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


తాడిపత్రిటౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం 8వతరగతి విద్యార్థులకు రెండో విడుత ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు 1,133 మంది విద్యార్థులకు దాదాపు 3.68 కోట్ల(బైజ్యూస్ కంటెంట్‌తో) విలువైన ట్యాబ్‌లను అందిస్తున్నామన్నారు. పేద పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బడుల్లో సమూల మార్పులు తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో చేపట్టిన సమూల మార్పులు ఫలితాలు భవిష్యత్‌లో తెలుస్తాయన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయినులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, తహసీల్దార్ ఆలెగ్జాండ ర్, ఎంపీడీఓ రంగరావు, ఎంఈఓ నాగరాజు, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండలంలోని 8 ఉన్నత పాఠశాలలు, ఆదర్శ, కేజీబీవీలో 8వ తరగతి చదువుతున్న 170 మంది విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. యాడికి ఉన్నత పాఠశాలలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, రాయలచెరువు ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ జమ్మలమడుగు హసీనాబేగం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈఓలు కాశెప్ప, ధనలక్ష్మీ,రాయలచెరువు సర్పంచు తలారీ అరుణ, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు నాగరాజు, రామ్మోహన్, హెచ్ఎంలు విజయమ్మ, డేనియల్ పాల్గొన్నారు.

పామిడి: స్థానిక టీసీ హైస్కూల్, 5వవార్డు జడ్పీ హైస్కూల్‌లో గురువారం ఎంఈఓ జయానాయక్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 జీ సత్యనారాయణ, ఆయా పాఠశాలల హెచ్ఎంలు రామకుమార్, ఎస్ శ్యామల, ఉపాధ్యాయులు ఎస్ రామ్మోహన్, ఎల్లప్ప పాల్గొన్నారు.

నార్పల: స్థానిక బాలికోన్నత పాఠశాలలో గురువారం 170 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచు మన్నీల సుప్రియ, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి,వైస్ ఎంపీపీ వెంకటలక్ష్మి, ఎంఈఓ క్రిష్టయ్య,ప్రధానోపాధ్యాయులు నాగేష్, స్కూల్ కమిటీ చైర్మన్లు పల్లె బాలకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, బాలనాగి బయన్న, శివయ్య, గోపాల్, మోహన్ పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల, కేజీబవీలలో నిర్వహించిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీదేవి హాజరయ్యారు. హెచ్ఎం ఓబుళరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: స్థానిక జెడ్పీ ఉన్నతపాఠశాలలో గురువారం ఎంపీపీ వెంకటరామి రెడ్డి (రామయ్య) 70 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీచేశారు. పాఠశాల హెచ్ఎం ఆదినారాయణ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ వీరనాగరాజు పాల్గొన్నారు. పి.వీరన్నపల్లి జెడ్పీహైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎంఈఓ రామ్మిని, ఎంపీపీ శ్రీదేవిలు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

శింగనమల: రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ నరసింహారాజు అన్నారు. గురువారం శింగనమల కేజీబీవీలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపీణీ చేశారు. ఎంఈఓ2 శివప్రసాద్, ఎస్ఓ గీతరాణి , ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

గుంతకల్లు: కసాపురం జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణి చేశారు. ఎంపీపీ బీ.మాధవి, మున్సిపల్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, ఎంపీటీసీ జ్యోతీ, ఎంఈఓ మస్తాన్‌రావు, హెచ్ఎం నాగేంద్ర, స్కూల్ కమిటీ చైర్మెన్ కే.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకూ సాంకేతిక విద్య–

గార్లదిన్నె: స్థానిక మోడల్ స్కూల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గురువారం ఎంఈఓలు చంద్రనాయక్, వెంకటరమణ నాయక్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్‌ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఈశ్వరయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ విజయభాస్కర్ , పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, పాఠశాల చైర్మన్ రవీంద్ర పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ఎంపీపీ దాసరి సునీత, జడ్పీటీసీ నీలం భాస్క 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపీణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ లింగానాయక్, హెచ్ఎం వసుంధర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్కిళ్లకు ప్రజాప్రతినిధుల పేర్లు పెట్టండి

గుంతకల్లు: పట్టణంలోని పాత గుత్తిరోడ్డు, గుత్తి రోడు సర్కిల్‌కు ప్రజా ప్రతినిధులుళైన అరికేర రాయప్ప, అరికేర జగదీష్ పేర్లు పెట్టాలని మహానీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం వారు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సీబీ మంజునాథరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సెన్ ఎస్.భవాని, కమిషనర్ మల్లికార్జునకు వినతి ప్రతం అందజేశారు. వారు మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు చెందిన వీరు జిల్లా బోర్డు అధ్యక్షులుగా, మున్సిపల్ చైర్మన్, శాసనసభ సభ్యులుగా పట్టణాభివృద్ధికి కృషి చేశారన్నారు. సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్ మధవరావు, కే.రామకృష్ణ, నాయకులు అరికేరి జీవన్‌కుమార్, సుధాకర్, హంపయ్య, టీ.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కేసుల ఎత్తివేత హర్షణీయం

గుంతకల్లు: కురుక్షేత్ర మహాసభ సమయంలో ఎమ్మార్పీఎస్ నాయకులపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం బనాయించిన కేసులను ఎత్తివేస్తున్నట్లు హోం శాఖ జీఓ విడుదల చేయడం హర్షణీయమని నాయకులు వై.భీమలింగ, మురళీ, సంపత్ పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని 2017లో కురుక్షేత్ర మహాసభకు అనుమతి లేదనే సాకుతో సభకు వచ్చిన నాయకులు, కార్యకర్తలపై పోలీసుల చేత లాఠీచార్జీ చేయించడమే కాకుండా వందలాది మందిపై కేసు పెట్టించారన్నారు.